తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం 28.02.2025 | పేజీలు : 08

Follow :




## శివయ్యా.. వెళ్లొస్తమయ్యా..

**చల్లంగా చూడు రాజన్న**
**అని వేడుకుంటూ మూట ముల్లే సర్దుకుని**
**ఇంటి దారి పట్టిన భక్తులు..**
**- జాతర విజయవంతం కావడానికి**
**సహకరించిన అందరికీ ధన్యవాదాలు**
**: ఆలయ కార్యనిర్వహణాధికారి కె వినోద్**

**వేములవాడ,ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గత రెండు రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నియమా నిష్ఠలతో ఆ రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు బుధవారం రాత్రంతా జాగరణలు నిర్వహించారు. గురువారం రోజు మధ్యాహ్నం మళ్లీ తిరిగోస్తాం చల్లంగా చూడు రాజన్న అంటూ ఆ దేవదేవుడికి ప్రత్యేక మొక్కలు చెల్లిస్తూ ఇంటిదారి పట్టారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా ఇతర

**మిగతా 2లో..**

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా**

**పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు**

**పెద్దపల్లి,సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ జిల్లాలో సజావుగా జరుగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా అన్నారు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తోకలిసి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ,జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుందని సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుండి పోలింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు.పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ రామచందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


**ప్రతి ఓటర్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలి**

జిల్లాలో జరుగుతున్న పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్ష పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారుకలెక్టర్ వెంట తాహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఉపాధి వేటలో ఆగిన ఊపిరి



- దుబాయిలో గుండెపోటుతో యువకుడి మృతి
- వారం రోజులకు స్వదేశానికి మృతదేహం

చిగురుమామిడి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి).
బతుకుదెరువు కోసం ఉపాధి వేటలో గల్ఫ్ దేశంలో మరొక ఊపిరి ఆగిపోయింది. బంధువుల కథనం ప్రకారం చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి సాయి కిరణ్(28) ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశానికి రెండు సంవత్సరాల క్రితం వలస వెళ్లాడు. చిన్ననాడే తండ్రి చనిపోవడంతో కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు, ఇంతలో గత గురువారం రోజున రాత్రి గుండెపోటుతో మరణించినాడు. ఆరోగ్యంగా ఉండే యువకుడు సాయి కిరణ్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి తల్లి, చెల్లెలు, అమ్మమ్మ ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## ఓటింగ్ సరళిని పరిశీలించిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఉపాధ్యాయుల, ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా చూడాలని అధికారులకు తమ పార్టీ కార్యకర్తలు సహకరించాలని, పట్టబద్రులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, కోరారు.






## చిన్నపరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

**ధర అందుబాటులో లేనందునే వేరేచోట కొనుగోలు చేస్తున్నాం**

**సీఎండీ బలరాంకు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారులకు విజ్ఞప్తి**

**గోదావరిఖని, జనంసాక్షి:** బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరావిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొరపెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్‌లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్

**మిగతా 2లో..**

## వైభవంగా బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం

హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి ఫిబ్రవరి 27 (జనంసాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి జాతర మహోత్సవానికి వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండి ,పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే బీఆరెస్ నియోజకవర్గ ఇన్చార్జి చెల్మెడ లక్ష్మీనంసింహారావు తోపాటు టిఆర్ఎస్

**మిగతా 2లో..**

# పటిష్ట బందోబస్తు..

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్**

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుంది అని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, గోదావరిఖనిలోని సేక్రెడ్‌హార్ట్ స్కూల్, మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేటలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి..ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు..సిబ్బందికి సూచించారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన



బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు మరియు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనరెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, లక్షెట్టిపేట్ ఎస్ఐలు ఉన్నారు.



## కన్నుల పండువగా... కల్యాణ మహోత్సవం

### మామిడిపల్లిలో ఘనంగా శివపార్వతుల కల్యాణం

**కోనరావుపేట(జనంసాక్షి):**మండలంలోని మామిడిపల్లిలో మహాదేవా శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో కల్యాణ వేదికను మామిడితోరణాలు, రంగు రంగుల పూలతో అత్యంత సుందరగా ముస్తాబు చేశారు. ఆర్చకులు తిరునహరి కృష్ణ, కొంచకంటి హరిశర్మ, లక్ష్మణు స్వామివారి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను అలంకరించారు. అనంతరం స్వామివారి ఎదుర్కొలు ఘట్టాన్ని నిర్వహించి, భక్తుల జేజేధ్వానాల మధ్య మంగళవాయిద్యాలు, మేళ తాళాలు, వేదమంత్రోచ్చరణాలతో ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి తీసుకువెళ్లి ఆశీనులు చేశారు. ఆలయ కమిటీ, దాతలు స్వామివారి వైపు, వేదాపండితులు అమ్మవారి వైపు ఉండి స్వామివారి కల్యాణ తంతును నిర్వహించారు. అనంతరం వేదామంత్రోచ్చరణ, భక్తుల శివనామస్మరణ మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యాధారణ చేశారు. ఈ కల్యాణ వేడుకకు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తులు వెంట తెచ్చుకున్న కట్నాకానుకలను స్వామివారికి సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు దాతలు, గ్రామస్తుల సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాశ్వత దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్లు కొక్కుల భారత, పన్నాల విజయ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కీర్తి రాజయ్య జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి(జనంసాక్షి):** మండలంలోని ముత్తారం అనుబంధ గ్రామం ధర్మాబాద్ గ్రామానికి చెందిన కీర్తి రాజయ్య 57వ జన్మదిన వేడుకలను ఆయన అభిమినులు,కుటుంబ



సభ్యులు ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన ఆయన జన్మించడం విశేషం.1968 ఫిబ్రవరి 26న జన్మించిన రాజయ్య పేద వర్గాలకు చెందిన వ్యక్తిగా సుపరిచితులు.నిరాడంబర జీవితం గడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.మేరు సంఘంలోను,జాతిలోను పేద వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ మంచి పేరు సంపాదించుకున్నారు.తన మరణానంతరం తన శరీరం మట్టిలో కలిసి వృథా కాకుండా పది మందికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సదాశయ ఫౌండేషన్ ద్వారా వైద్య కళాశాలకు అప్పగించేలా ఒప్పందం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మీయులు,అభిమానులు,శ్రేయోభిలాషులు రాజయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక పూజలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 27(జనంసాక్షి) : శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని మడ్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కి అభిషేకం నిర్వహించిన ఎంపి అనంతరం మాట్లాడుతూ పరమశివుడి ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి పెద్దపల్లి ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం అన్నారు.



# శుభాలు కురిపించే వరాల వసంతం రమజాన్

- రేపు తరావీహ్..ఎల్లుండి నుంచి రమజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం
- పవిత్ర రమజాన్ మాసాన్ని హృదయపూర్వకంగా స్వాగతిద్దాం
- ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్(జనంసాక్షి):** విశ్వాసులపై తన కారుణ్య వర్షాన్ని కురిపించడానికి సకల శు భాల పవిత్ర మాసం రమజాన్ మొదలు కాబోతోంది. షాబాన్ మాసం ముగియబోతోంది. రజబ్, షాబాన్ మాసాల్లో నెలవంకను చూసి... "ఓ అల్లాహ్! మమ్మల్ని రమజాన్ మాసం వరకూ చేర్చు" అని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ప్రార్థించేవారు. ఈశుభాల, వరాల వసంతానికి స్వాగతం పలకడానికి షాబాన్ మాసం నుంచి మనమంతా సిద్ధం కావాలని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ఉపదేశించేవారు. "ఒక శుభప్రదమైన మాసం రాబోతోంది. ఈ మాసంలో ఉపవాసాలను (రోజాలను) అల్లాహ్ మీకు 'ఫర్జ్' (విధి)గా నిర్దే శించాడు. ఈ మాసంలో స్వర్గ(జన్నత్) ద్వారాలు తెరుచుకుంటాయి. నరక (దోజక్) ద్వారాలు మూసుకుంటాయి. షైతాన్లు (ఇబ్లీస్) సంకెళ్ళతో బంధించబడతారు. వెయ్యి మాసాలకన్నా శ్రేష్టమైన, గొప్పదైన మహా రాత్రి ఈ మాసంలోనే ఉంది. పూర్తి విశ్వాసంతో, ఉత్సాహంతో రమజాన్ మాసానికి స్వాగతం చెప్పేవారు గొప్ప అదృష్టవంతులు."ఆరాధనకు ఇది ఎంతో ముఖ్యమైన నెల" అని అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) ఒక సందర్భంలో పేర్కొ న్నారు.ఒకసారి షాబాన్ నెల చివరి రోజున అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్(స) ప్రసంగిస్తూ "రాబోతున్న పవిత్ర రమజాన్ మాసంలో ఎవరైనా ఒక సత్కార్యం అనగా పుణ్యం చేస్తే... ఇతర మాసాల్లో 70 సత్కార్యాలు చేసిన దానితో సమానం" అని వెల్లడించారు.అనంత కరుణామయుడు, అపార కృపాశీలి అయిన అల్లాహ్ మానవులకు అందించిన పవిత్ర మాసంగా.. సమస్త శుభాలకూ నిలయమైన, సర్వ కారుణ్యాలకు ఆలవాల మైన, సహనాన్నీ, దాతృ త్వాన్ని పెంచేది, పేద గొప్ప అనే తారతమ్యాలను తొలగిం చేదీ, సర్వ మానవ సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్నీ, పరస్పర ప్రేమాభిమానాలనూ ద్విగుణీకృతం చేసేది అయిన పుణ్య మాసంగా రమజాన్ ను పవిత్ర గ్రంథాలు ప్రస్తుతించాయి. అల్లాహ్ సమస్త మానవాళికి పదకొండు నెలలను కేటాయించి, తన కోసం రమజాన్ మాసాన్ని ప్రత్యేకించుకున్నాడు. అందుకే ఆరాధనల్లో అధికభాగం ఈ నెలలోనే నిర్వర్తిం చాల్సి ఉంటుంది. విశ్వాసులందరూ పవిత్ర రమజాన్ మాసంలో రోజూ ఒక భాగం అంతిమ పవిత్ర దివ్య ఖుర్ఆన్ తప్పకుండా చదవాలి. అవగాహన చేసుకోవాలి, అమలుపరచాలి, ఇతరులకు చేరవేయాలి. రాత్రి వేళల్లో తరావీహ్, తహజ్జుద్ నమాజులు చేయాలి. సజ్దా (సాష్టాం గం) చేసి అల్లాహ్ తో కన్నీటి పర్యంతమై మళ్లీ మళ్లీ జీవితంలో తప్పులు చేయకుండా దుఆ (వేడుకోలు) చేయాలి. పేదవారిని గుర్తించి జకాత్, ఫిత్రా దానాలు ఇవ్వాలి. తాఖ్ రాత్రుల్లో (బేసి రాత్రులు-21,23, 25,27,29) దైవభక్తితో ఆరాధనలు చేయాలి. ఏతేకాఫ్ లాంటి ఆధ్యాత్మిక అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. ఇవన్నీ తప్పకుండా ఆచరించాలనే గట్టి సంకల్పంతో.. అల్లాహ్కు దగ్గర కావాలని దృఢమైన నమ్మకంతో...అతి పవిత్రమైన రమజాన్ మాసాన్ని ఉమ్మతే ముస్లిమా అందరం కలిసికట్టుగా హృదయపూర్వకంగా స్వాగతిద్దామని రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ,మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ పిలుపునిచ్చారు.

## గంజాయిని నియత్రించడం లేదు..

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండంలో ప్రజాపాలన కాదు..పోలీస్ పాలన సాగుతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.బార్ అసోసియేషన్ సభ్యులు నాంతాబాద్ కిరణ్ జీ పట్ల సీఐ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు విధులను బహిష్కరించారు.వారికి మద్దతు తెలిపారు. నియోజకవర్గంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని..అంతర్గాం ఎస్ఐ బిఆర్ఎస్ నాయకులను పార్టీమారకపోతే కేసులు పెడుతూ బెదిరిస్తున్నాడని, ఇక్కడ గోదావరిఖని వన్‌టౌన్ సీఐకి దొంగలను పట్టుకోవడంలో శ్రద్ద లేదని,గంజాయిని నియత్రించడం లేదని, ఇక్కడ మర్డర్లు జరుగుతుంటే వాళ్లని పట్టుకోవడం చేతకావడం లేదని విమర్శించారు.ఒక కేసు విషయానికి పోలీస్ స్టేషన్కు వెళ్లిన న్యాయవాది కిరన్ జీ పట్ల సీఐ దురుసుగా ప్రవర్తిస్తూ కనీస గౌరవం లేకుండా దూషించడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళిధర్, రాకం వేణు, కుమారస్వామిపాల్గొన్నారు.



## క్షమాపణ చెప్పే వరకు ఊరుకునేది లేదు

**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక వన్‌టౌన్ పోలీస స్టేషన్ వివాదాలకు నిలయంగా మారుతోంది.సీఐ ఇంద్రసేనారెడ్డి వ్యవహరిస్తున్న తీరుపట్ల ఆందోళన వ్యక్తమవుతున్నాయి.సీఐకి వ్యతిరేకంగా లాయర్లు గోదావరిఖనిలో నిరసన చేపట్టారు.బార్ అసోసియేషన్ సభ్యులు, జూనియర్ న్యాయవాది కిరణ్ జీ 19న ఓ మైనర్ బాలుని విషయంలో పోలీస్‌సేషన్‌కు వెళ్లిన సందర్బంలో సీఐ ఇంద్రసేనారెడ్డి దురుసుగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. విషయాన్ని బార్ అసోసియేషన్‌లో న్యాయవాది కిరణ్ జీ తెలిపారు.రెండు రోజుల క్రితం పెద్దపల్లి, గోదావరిఖని, సుల్తానాబాద్, మంథని కోర్టులలో న్యాయవాదులు విధులు బహిష్కరించిన విషయం తెలిసిందే.అయితే దురుసుగా ప్రవర్తించిన సీఐ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని..తన ప్రవర్తన మార్చుకోవాలని..లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.గతంలో కూడా ఇలాగే ప్రవర్తించి కేసులపాలైన సంగతి కూడా గుర్తుంచుకోవాలన్నారు.ఇప్పటికైనా సీఐ తన పద్ధతి మార్చుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



## శివయ్యా.. వెళ్లొస్తమయ్యా..

రాష్ట్రాల నుంచి వచ్చిన లక్షలాది మంది భక్తులు తమ తమ వాహనాలపై మూట ముళ్లే సర్దుకుని వెళుతుండడంతో రాజన్న ఆలయ పరిసరాలతో పాటు పట్టణ పురవీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన శివరాత్రి జాతర ప్రశాంతంగా జరగడంతో ఆలయ అధికారితో పాటు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో కలెక్టర్ ,ఎస్పీ ఆదేశాల మేరకు మహాశివరాత్రి జాతరనుభారీ బందోబస్తు మధ్య పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూశారు. అలాగే ఆలయ అధికారులు,రెవెన్యూ, మున్సిపల్, అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేశారు.

**జాతర విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు**

వేములవాడ లో మహా శివరాత్రి జాతర గత 3 రోజులుగా అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ఆలయ కార్యనిర్వహణాధికారి కె వినోద్ ధన్యవాదాలు తెలియజేశారు.సుమారు 2,55,675 లక్షల మంది భక్తులు ప్రస్తుతము వరకు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారని, మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ , రవాణా శాఖ మంత్రి,పొన్నం ప్రభాకర్ ,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులందరికీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వైభవంగా బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి జాతర మహోత్సవం

సీనియర్ నాయకురాలు తులా ఉమా మండల సీనియర్ నాయకుల తో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధ్యక్షుడు రాజారెడ్డి, పాలకవర్గం మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి..

తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు.కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు.దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు.బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూవెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవిప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు,డీజీఎంలు సురేందర్‌రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.
























# ఊరూరా ఎమ్మెల్సీ ఓటింగ్‌కు వెల్లువలా తరలిన పట్టభద్రులు

కామారెడ్డి జిల్లా జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మెదక్, నిజామా బాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సరళిని గురువారం కలెక్టర్ పరిశీలించారు. సుల్తానాబాద్‌లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తోపాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సందర్శించారు. మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట గొల్లపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు గట్టు శ్రీనివాస్ తో పాటు ఇతరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాత్రికేయులు సుమన్, ఓంకార్, సత్యం తదితరులు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, వారి సతీమణి పుష్పలత, నేటి విద్యాసంస్థల చైర్మన్,మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డిబి మతారెడ్డి, వాడితోపాటు పలువురు పట్టభద్రులు ఉన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికలలో భాగంగా. ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింఘ్ అన్నారు. గురువారం ఎన్నికల సందర్బంగా రామగుండం. అంతర్గాం. బసంతనగర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి. పోలింగు కేంద్రాలలో ఏర్పాట్లు. ఓటరు సరలిని అధికారులను అడిగి తెలుసుకున్నారు మాట్లాడారు.పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఓటు వేశారు. రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా తనిఖీ చేశారురామగుండం కార్పొరేషన్ పరిధి స్థానిక సెక్రెట్‌హార్ట్ హైస్కూల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలో మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా-లక్ష్మణ్‌గౌడ్ గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో, మల్హర్ రావు మండలం కేంద్రంలోని కొయ్యూరు గ్రామములోని ఎంఆర్సి బిల్డింగ్ ఆవరణలో ఓటింగ్ సరళిని మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు పరిశీలించారు. కమాన్‌పూర్ మండలంలో ప్రశాంతంగా జరిగాయి. రుద్రంగి మండల కేంద్రంలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లైన్లో నిలబడిఓటు ఎమ్మెల్సీ ఓటు హక్కును వినించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏల బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సామాన్య ప్రజలు పాల్గొన్నారు. ముత్తారం మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ముస్తాబాద్ మండల కేంద్రంలో జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రెస్‌క్లబ్ పట్టభద్ర విలేకరులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తడుక లక్ష్మీనారాయణ, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పట్టభద్రులు గున్నాల పరుశరాములు గౌడ్, కంచర్ల రాములు గౌడ్, చుంచు బాబు, కూర సంతోష్, తమ ఓటు హక్కును వినియోగించుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బైరి బాల్ రాజు పాల్గొన్నారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381, 382 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని కలెక్టర్ . ఎస్పీ పరిశీలించారు. వేములవాడ పట్టణంలోని జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ అఖిల్ మహాజాన్ పరిశీలించారు. ఆయన వెంట తాసిల్దార్ ఆర్ సురేష్ , ఎస్సై గణేష్ సిబ్బంది పాల్గొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చొప్పదండి మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా సాగేందుకు ఎస్సై అనూష టాస్క్ ఫోర్స్ సిఐ రవీందర్లు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పిట్లంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సరళిని సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. గాంధారి మండలం కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగింది.నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని గోపాలపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని మండల ఎన్నికల అధికారి తెలిపారు.



## అంగరంగ వైభవంగా దుర్గాదేవి బోనాల పండుగ

**కథలాపూర్ (జనంసాక్షి):**
కథలాపూర్ మండలం,భూషణరావుపేట గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలమంలో గురువారం కన్నుల పండవగా పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పుడుల మధ్యలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. మతాలు అమ్మవారికి ఇంటింటికి బోనాలు తీసి మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగారెడ్డి, ప్రభాకర్, మరియు విడిసి సభ్యులు నరేందర్, ప్రవీణ్, దినేష్, ఆనంద్,సిహెచ్. మహేష్,రమేష్, మరియు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విషజ్వరంతో యువకుడు మృతి..



**ముత్తారం (జనంసాక్షి)**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన చిలువెరీ కుమారస్వామి(22)అనే యువకుడు విష జ్వరంతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కుమారస్వామి గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జ్వరంతో పాటు ఫీట్స్ కావడంతో పరిస్థితి విషమించి కరీం నగర్ లో అపోలో రిచ్ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి



**ముస్తాబాద్ (జనంసాక్షి):**
ముస్తాబాద్ పట్టణానికి చెందిన ఒల్లేపు దేవయ్య (35) గురువారం విద్యుత్తు షాక్‌తో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో వ్యవసాయ బావిలో పూడిక తీస్తూ ప్రమాదవశాత్తూ విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు, మృతుడికి భార్య లలిత ఇద్దరు కొడుకులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై గణేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి.దర్యాప్తు చేస్తున్నారు

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 27 (జనంసాక్షి): రామగిరి మండలం చందనపూర్‌లో నేడు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఏరియా డీజీఎం (ప) ఎస్. అనిల్ కుమార్‌లు తెలిపారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా వకిల్‌పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన చందనపూర్ గ్రామ ప్రజలకు నేడు ఉదయం 9 గం.ల నుండి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం (పోస్ట్ ఆఫీస్) వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## రాజీనామా చేసి మళ్లీ యూనియన్‌పేరు చెప్పుకోవడం సరికాదు

### ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ



**యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి):**
ఐఎఫ్‌టీయూ యూనియన్‌కు రాజీనామా చేసిన సాలిగామ మల్లేష్‌కు ఇఫ్టూ పేరు చెప్పుకునే అర్హత లేదని ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అన్నారు. గురువారం ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అతను నెల రోజుల క్రితం మా యూనియన్‌కు రాజీనామా చేశారని తెలిపారు. రాజీనామా చేసిన వ్యక్తికి మళ్లీ ఐఎఫ్‌టీయు పేరును ఎలా చెప్పుకుంటాడు, మరో అబద్ధం బ్రాంచ్ లేని బ్రాంచి కమిటీని కమిటీ కార్యదర్శి అని ఎలా ప్రకటిస్తాడని అన్నారు. ఆర్జీ- 2 డివిజన్లో బ్రాంచ్ కమిటీ లేదు ఈయన చెప్పినటువంటి పేరు కూడా తెలువదన్నారు. ఆయన మా యూనియన్‌లో ఉన్నప్పుడు తనపై మేముగాని మాపై తను కానీ ఎన్నడూ ఎలాంటి ఆరోపణలు చేయలేదు. ఇఫ్టూకు ఆర్జీ-2,3 కలిపి డివిజన్ కమిటీ మాత్రమే ఉందన్నారు. విడిగా ఆర్జీ-2 కమిటీ అనేటువంటిది లేదు. ఈ రెండు డివిజన్ల కమిటీకి కార్యదర్శిగా కొల్లూరి తిరుపతి ఉన్నారని, ఇది వాస్తవం కానీ పదవి కోసం అవకాశవాదంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విప్లవ కార్మిక సంఘాల నుండి అనేకమంది ఈ నాలుగు దశాబ్దాల కాలంలో వెళ్లిపోయారని, అతను వెళ్ళిపోయినంత మాత్రాన ఇఫ్టూకు వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. నరేష్, బి. అశోక్, నాయకులు ఐ. రాజేశం, ఎస్. ప్రసాద్, ఏ.చంద్రయ్య, కుందారపు శారద, ఎస్.నాగరాజు, లింగయ్య, ఎం. లింగయ్య, కే. నారాయణ, సిహెచ్ శంకర్ పాల్గొన్నారు.



## ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ

యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి): శ్రీశైలం ఎమర్జెన్సీ సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనడానికి సింగరేణి రెస్క్యూ సిబ్బంది తరలివెళ్లింది. ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు 16మందితో కూడిన రెస్క్యూ బృందం టన్నెల్ వద్దకు చేరుకొని సహాయక పనులలో నిమగ్నమయ్యాయి. అలాగే గురువారం మరో 100 మంది సభ్యులతో కూడిన రెస్క్యూ సిబ్బంది నాలుగు వాహనాలలో శ్రీశైలం ఎస్.ఎల్.బి.సి టన్నెల్ వద్దకు బయలుదేరి వెళ్లాయి. ఈ సహాయక పనులలో పాల్గొనడానికి రామగుండం రెస్క్యూ స్టేషన్, మందమర్రి, భూపాలపల్లి, కొత్తగూడెం నుండి సింగరేణి రెస్క్యూ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఈ ఘటన పై సంస్థ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.




## కాంగ్రెస్ ముందస్తు విజయోత్సవాలు

సుల్తానాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) : గురువారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఓటింగ్ సరళి ప్రశాంతంగా జరగడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ముందస్తు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, తదితరులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, వరప్రసాద్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, కుమార్ కిషోర్, రాజలింగం, తిరుపతి, పన్నాల రామన్న, తొర్రికొండ ప్రభాకర్, కల్లేపల్లి జానీ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పోలింగ్ ఏజెంట్లను ఎమ్మెల్యే బెదిరించటం సరికాదు..

**అధికారులమీద ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం:బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి..**

**రామగుండం, జనంసాక్షి:**
పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం. అంతర్గాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని. పోలింగు బూతులో కూర్చున్న బీజేపీ పోలింగు ఏజంటును. స్వయంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింఘ్ ఫోన్ లో బెదిరించటం సరికాదని. బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి. నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణిలు అన్నారు. బీజేపీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి పక్షాన కూర్చున్న ఏజంటు వద్దకు. కాంగ్రెస్ కార్యకర్తలు ఫోన్ తీసుకుపోయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభ్యంతరం చెప్పిన వినకుండా. ఏజంటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగా లేదని రిటర్నింగ్ అధికారిని తప్పుదోవ పట్టించి. ఫోన్ మాట్లాడించి ఎమ్మెల్యే మఖాన్ సింగ్ భయ బ్రాంతులకు గురించేయటం ప్రజా స్వామ్య వ్యవస్థలో కరెక్టేనా అని ప్రశ్నించారు. ఆ ఏజంటు బయపడి వెళ్ళిపోవటంతో తాము అప్పటికప్పుడు నిబంధనల ప్రకారం మరో ఏజంటును ఏర్పాటు చేసుకున్నామని. స్థానిక ఎస్ఐ వెంకటస్వామి కండువాలేని కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహారిస్తున్నాడని. కాంగ్రెస్ నాయకులు పోలింగు కేంద్రానికి సమీపంలో కండువాలు కప్పుకుని ప్రచారం చేసినా అడ్డు చెప్పకుండా. బీజేపీ నాయకులను మాత్రం కనీసం కాషాయపు కండువాలు వేసుకున్న అడ్డుకుంటూ. పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కేంద్ర మంత్రి బండి సంజయ్. ఎన్నికల కమిషన్. కలెక్టర్. అవసరమైతే గవర్నర్ దృష్టికి తీసుకు పోయి లిఖిత పూర్వక పిర్యాదు చేస్తామని. బీజేపీ కార్యకర్తలు అధైర్య పడవద్దని. పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ విషయమై ఆర్ డి ఓ గంగయ్య ను వివరణ కోరగా. ఇది నిరాదారమైన ఆరోపణ అని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రావుల రాజేందర్. మండల అధ్యక్షులు సుభాష్. మహిళా మోర్చా సభ్యురాలు సోమారాపు లావణ్య ఉన్నారు.





## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**గంభీరావుపేట ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గోట్టి ముక్కుల కిషన్ గత నెల క్రితం అనారోగ్యం తో మరణించిగా వారి కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ, రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ ఆధ్వర్యంలో, రూ.25వేల నగదు, 50కిలోల బియ్యం ను ముదిరాజ్ సంఘ సభ్యులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ మాట్లాడుతూ... గత నెలలో గొట్టిముక్కుల కిషన్ అనారోగ్యంతో మరణించినందునా అతని భార్య పిల్లలు అనాథలుగా మారడంతో, విషయం తెలుసుకున్న గొడుగు శంకర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం సోషల్ మీడియాలో, వాట్సాప్ లో అనాథలుగా మారిన చిన్నారులను ఆదుకోవాలని ముదిరాజ్ కుటుంబ సభ్యులను కోరడంతో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘ సభ్యులు స్పందించి ఎవరికి తోచిన విధంగా వారు సహాయం చేయడంతో రూ.25 వేల రూపాయలు జమ అయ్యాయని వాటితో పాటు 50 కిలోల బియ్యం ను వారి భార్య పిల్లలకు గంభీరావుపేట మండల సంఘం అధ్యక్షతన అందజేయడం జరిగిందన్నారు. అనంతరం గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ఆనారోగ్యంతో మరణించిన కిషన్ కుటుంబానికి అండగా మేము ఉన్నాము అంటూ జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ కిషన్ కుటుంబానికి ఆర్థిక భరోసాతోపాటు ధైర్యాన్ని కల్పించినందుకు మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే కాకుండా ఇంకా ముందు ముందు ప్రతి ఒక్కరికి జిల్లా కమిటీ మండల కమిటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కిషన్ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు శివంది దేవయ్య గంభీరావుపేట మండల గౌరవ అధ్యక్షులు నగారపు దేవేందర్, ఈరవేని రమేష్, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, గంభీరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల నర్సయ్య, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చీకోడు నర్సింలు, మండల కమిటీ కోశాధికారి తోక దేవదాసు, సంఘ సభ్యులు దండ వేణి లక్ష్మణ్, అరిగే రమేష్, దండవేణి నర్సింలు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డికే పట్టం కట్టిన గ్రాడ్యుయేట్ ఓటర్లు

### ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆశాభావం

రుద్రంగి(జనంసాక్షి):రుద్రంగి మండల కేంద్రంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లలో పట్టబదులందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కే తమ ఓట్లను వేసినట్లు స్థానిక మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చేలుకల తిరుపతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నిరుద్యోగ యువతీ, యువకులకు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి, ఉపాధి ఉద్యోగ అవకాశాలను చూసి గ్రాడ్యుయేట్ ఓటర్లందరూ నరేందర్ రెడ్డి వైపే మొగ్గు చూపారని అన్నారు.దీనికి సహకరించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, పట్టభద్రులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గట్ల మీనయ్య ,తర్రే మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తూమ్ జలపతి, గండి నారాయణ, పల్లి గంగాధర్, బైరి గంగ మల్లయ్య, దయ్యాల శ్రీనివాస్, గంధం మనోజ్, అక్కనపల్లి శ్రీనివాస్, సిరికొండ రవీందర్ ,మహేందర్ నాయక్, దయ్యాల ప్రసాద్, నేదూరి సునీల్ , సామ మోహన్ రెడ్డి , తర్రె లింగం, ఇప్ప నరేష్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలి

## -ఏరియా జనరల్ మేనేజర్ వెంకటయ్య

## -బొగ్గు నాణ్యత పై అధికారులతో సమీక్షా సమావేశము



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 27 (జనంసాక్షి): సింగరేణి ఆర్జీ- 2 ఏరియా: బొగ్గు నాణ్యతపై ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఓసీపీ-3 ప్రాజెక్టు అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. గురువారం కాన్ఫరేన్స్ హాలులో డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్ పవర్ పాయింట్ ద్వారా రోజు వారి ఓసిపి-3 బొగ్గు నాణ్యతా వివరాలను తెలిపారు.సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు బొగ్గు నాణ్యత పై ప్రత్యేక దృష్టి సాధించాలన్న వారి సూచనలను అనుసరించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలన్నారు. బొగ్గులో మట్టి, షెల్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బొగ్గులో మట్టి, షెల్ రావడం వల్ల బొగ్గు గ్రేడ్ తగ్గి సంస్థకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ సమావేశములో ఓసిపి-3 ప్రాజెక్టు అధికారి సుంకరి మధుసూదన్, ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు, వీకేపీ గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఓసిపి-3 కాలరీ మేనేజర్ భారత్ కుమార్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కథలాపూర్‌లో ఘనంగా జాతర మహోత్సవాలు

### పాల్గొన్న ప్రభుత్వ విప్

**కథలాపూర్, ఫిబ్రవరి 27: (జనంసాక్షి):**

కథలాపూర్ మండలం లోని మరియు భూషణరావుపేట, పోతారం, సిరికొండ, చింతకుంట,అంబారిపేట గ్రామంలో ఓంకారేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో, పోతారం గ్రామంలోని లోంక రామేశ్వరస్వామి జాతరలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. పలు రాజకీయ నాయకులు చలిమెడ ఆనందరావు, మరియు వికాస్ రావు దంపతులు, పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శివ నామస్మరణలో ఆలయాలు కిటకిటలాడాయి మరియు మహా అన్నదాన ప్రసాదం భోజనాల లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు .అనంతరం కథలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని ప్రభుత్వ విప్ అది శ్రీను పరిశీలించారు.

## రామలింగేశ్వరునికి కళ్యాణ శోభ

**పిట్లం,ఫిబ్రవరి27 (జనంసాక్షి)**



మండలంలో పలు ఆలయా ల్లో శివరాత్రి ఉత్సవాలు ఆల య కమిటిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు శివలయాలకు పెద్ద ఎత్తున పోటెత్తారు.మండల పరిధిలోని చిన్నకొడప్గల్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి అభిషేకాలు నిర్వహించి,సాయంత్రం గ్రామం నుండి పల్లకి సేవ నిర్వహించి,రాత్రికి రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు.అయ్యప్ప ఆలయం,చెరువు కట్ట రామలింగేశ్వర స్వామి,రాజన్న కుంట శివాలయంలో ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున అభిషేకాలు,పూజలు నిర్వహించారు.రాజన్న కుంట శివాలయంలో ఉదయం అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహించారు.గురువారం అన్ని శివాలయాల్లో స్వామి వారికి ఆకుపూజ,అన్న పూజ కార్యక్రమాలు నిర్వహించారు .






## వేంపల్లి పురాతన శివాలయంలో అంగరంగ వైభవంగా రథోత్సవం

మల్లాపూర్ ఫిబ్రవరి27 (జనంసాక్షి)మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ మండలం లోని వేంపల్లి లో కొలువుదిరిన శివ ఆలయంలో గత రెండు రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నియమా నిష్ఠలతో ఆ మహా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు నిన్నటి రాత్రంతా జాగరణలు నిర్వహించారు వేంపల్లి రాజన్న చల్లగా చూడు శివయ్య మల్లచ్చే యేడు పిల్లాపాపలతో మళ్ళీ తిరగోస్తాం తండ్రి అంటూ ఆ దేవదేవుడికి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులు తమ కోరికలు విన్నవించుకున్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన జాతర ప్రశాంతంగా జరగడంతో ఆలయ సభ్యులు తో పాటు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.దాదాపు 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన వేంపల్లి పురాతన శివాలయం లో రథోత్సవ కార్యక్రమం మరియు మచ్చర్ల ఆది రెడ్డి, దశ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. పూర్వ చరిత్ర కలిగిన ఈ పురాతన శివాలయాన్ని కాకతీయుల కాలంలో తేజోమయంగా విలసిల్లిందని పలువురు గ్రామ ప్రజలు చెప్పారు. కోరికలు తీర్చే కొంగుబంగారమై స్వామివారి సన్నిధిలో నిద్ర చేస్తే ఎలాంటి ఆపదలైన తొలిగి పోతాయని ఇక్కడ భక్తుల విశ్వాసం. శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని ఎంతోమంది దాతల సహాయంతో గుడి నిర్మాణాన్ని పూర్తి చేశామని దానికి సహకరించినటువంటి అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు. పలువురు కోడెలు కట్టేసి మొక్కు చెల్లించుకున్నారు. దీనిలో మహిళా సంఘాల సభ్యులు అన్నదాన సేవా కార్యక్రమాల్లో పాల్గొని పలువురు తో ప్రశంసలు అందుకున్నారు. వీరితోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక



పిట్లం,ఫిబ్రవరి27,(జనం సాక్షి) మండల కేంద్రంలో గురువారం లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈఎన్నికల్లో ఏకగ్రీవంగా మిర్జా అవేజ్ బేగ్,ఉపాధ్యక్షుడుగా బుగుడాల నవీన్,కార్యదర్శిగా ఇమ్రోజ్, క్యాషియర్గా ఆసిఫ్ బేగ్ లను సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం లారీ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సలీం బేగ్,ఖుద్దూస్, కరీం,రబ్బానీ,అహ్మద్,మొయినుద్దీన్,అఫ్రోజ్,సల్మాన్, ముదాస్సిర్,జలీల్,లక్ష్మణ్,రామకృష్ణ,మహబూబ్,జాఫ ర్,చాంద్ లారీ యజమానులు పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు

పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ శివాలయంలో గురువారం భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పురస్కరించుకొని బుధవారం శివ నామస్మరణతో జాగరణ నిర్వహించారు. గురువారం ఉదయం భజనతో, డప్పు చప్పులతో హనుమాన్ ఆలయం నుంచి శివాలయానికి చేరుకొని శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేశారు. జెండాను ఆవిష్కరించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారికి సన్మానం



ఆర్మూర్(జనంసాక్షి): మండలంలోని ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డిఇఓ అశోక్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర విద్యాభివృద్ధికి ప్రవేట్ పాఠశాలలు భాగస్వామ్యం కావాలన్నారు. నాణ్యమైన విద్యను అన్ని వర్గాల ప్రజలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ చంద్ర మల్లయ్య, కార్యదర్శి విద్య ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు సంస్కారం, సబుద్ధి, సత్ప్రవర్తన, దేశభక్తి నిందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో మండల కోశాధికారి వేణు, రాష్ట్ర బాధ్యులు కాంతి గంగారెడ్డి, శ్రీ భాషిత సుందర్ పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఎస్పి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**ముత్తారం ఫిబ్రవరి 27(జనంసాక్షి)**

మానేరు డ్యామ్ ఎస్ ఆర్ ఎస్ పిక్ అనిల్ ద్వారా పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం నుండి ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామం వరకు ప్రవహించే కెనాల్ కాలువను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గురువారం పరిశీలించారు. ముత్తారం నుంచి అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతులకు సాగునీరు అందించే విషయంలో కొందరు భూ యాజమానులు అభ్యంతరాల వ్యక్తం చేయడం వల్ల నీళ్లు రావడం లేదని, దీంతో తాము సాగు నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి ఆదేశాలతో కాంగ్రె స్ నాయకులు కెనాల్ను పరిశీలించారు. ఏ విధంగా అడవీ శ్రీరాంపూర్ రైతులకు సాగునీరు ఇవ్వగలుగుతామనే విషయా న్ని పరిశీలించి మంత్రి దృష్టికి, ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజ య్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూటి రఫీ, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో డయాస్ కోసం షెడ్ విరాళం




**నాగిరెడ్డిపేట(జనంసాక్షి):** మండలంలోని గోపాల్పేట్ తెలంగాణ మోడల్ స్కూల్లో డయాస్ కోసం ఒక షెడ్డును విరాళంని చిరునోముల కృష్ణమూర్తి పుష్పావతి జ్ఞాపకార్థకంగా వారి పిల్లలు మనుమరాలు అందజేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ సాంస్కృతి,సాహిత్య కార్యక్రమాలు మరియు ఉదయం సమావేశాలను నిర్వహించడంలో వారి కృషి సహాయపడుతుందని ఇది సంస్థ విద్యార్థుల విద్యను మరింత ముందుకు తీసుకెళ్ల డంలో చాలా సహాయపడుతుందని,దాతలు షెడ్డు నిర్మాణా నికి సుమారు 40,000 విరాళంగా ఇచ్చారన్నారు. పాఠశాలకు ఒక ముఖ్యమైన ఆస్తిని జోడించడం పట్ల ప్రిన్సిపల్ రాంప్రసాద్,ఉపాధ్యా యులు,సిబ్బంది ,తల్లిదం డ్రులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.డయాస్ షెడ్డు నిర్మాణం చాలా కాలంగా పెండింగ్లో ఉన్నందున చిరునోముల కృష్ణమూర్తి పుష్పవతి జ్ఞాపకార్థకముగా పూర్తయినందున ఎంతో సంతోషంగా ఉండడంతోపాటు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.